# కోతి చేష్టలు

## అలపర్తి రామకృష్ణ

సాయంత్రం ఐదవుతుంది.

సెంటర్లో జనం పల్చగా వున్నారు.

హోటల్ ముందున్న వేపచెట్టు క్రింద కూర్చున్నాడు కోటయ్య. అతని పక్కనే వార్ధికగా కూర్చుని అతను కొనిచ్చిన అరటి కాయ తింటూ వుంది గోదుమ వర్ణంలో వున్న కోతి.


రెండు నెలల వయస్సున్నప్పుడు ఆ కోతిని అడివిలో పట్టుకున్నాడు కోటయ్య. దానికి ఎన్నో విద్యలు నేర్పాడు. అతని భుక్తికి ఇప్పుడు ఆ కోతే ఆధారమయ్యింది.

కోటయ్య ఎప్పటినుండో కోతుల్ని ఆడిస్తూ పొట్ట పోసుకుంటున్నాడు అంతకుముందు ఎన్నో కోతుల్ని ఆడించేడు కాని ఈ గోధుమ రంగు కోతి డబ్బులు సంపాదించిపెట్టినట్లు మిగతా కోతులు సంపాదించలేదు.

అతనికో ఇల్లు వాకిలంటూ లేదు.

అన్ని వూళ్ళూ అతనివే.

పాతికేళ్ళ క్రితం అతనికి ఓ యిల్లు వుండేది రంభలాంటి భార్య వుండేది. ఆ రంభ అతని మోసం చేసింది. ఇంట్లో బంగారం, డబ్బు తీసుకుని ఎవడితోనో లేచిపోయింది.



కోటయ్యకి తల కొట్టేసినంత పనయ్యింది తాగుడుకు అలవాటు పడ్డాడు. ఇల్లు అమ్మేసి రోడ్డున పడ్డాడు. రోడ్డున పడ్డాక అన్ని వూళ్ళు అతనివే అయ్యాయి.

నలుగురయిదుగురు పిల్లలు కోతి దగ్గర చేరారు. కోతిచేత తను ఆడించే ఆటలను పిల్లలు చూస్తారేతప్ప నాలుగు పైసలు రాలవు పెద్దవాళ్ళ దృష్టిని ఆకర్షించటానికి మద్దెల వాయించడం మొదలుపెట్టాడు.

ఐదు నిమిషాల్లో జనం పోగన్యారు.

పంచిలోనుంచి వెదురుతో చేసిన వేణువు శ్రావ్యంగా వూదాడు.

అప్పుడే వొచ్చేడు రవి.

తండ్రికి సిగరెట్లు కొనడానికి సెంటరు కొచ్చిన రవి దృష్టి చెట్టుకింద వేణువుమీద రాగాలు పలికిస్తున్న కోటయ్యమీద. అతని పక్కనున్న కోతిమీద పడింది.

ఇంట్లో చాకిరీ చేయించుకోవడం తప్పితే వాడిని వొపినిమాకు పంపరు....ఆడుకోనివ్వరు రోడ్డుపక్కన గారడీలు, వినోదాలే వాడికి పరమానందం కలిగించేది.

కోతికి దగ్గరగా వెళ్ళి నిలబడ్డాడు రవి.

రవిని కూర్చోమని సైగ చేశాడు కోటయ్య ముందు నలుగురు పిల్లలు చేరి చప్పట్లు కొడితేనే పెద్దవాళ్ళూ వొచ్చేది.

పంచిలోని అద్దం బయటకు తీసి మొహం చూసుకుంటుంది కోతి. పళ్ళు బయటపెట్టి కిచ కిచమంది కోతి.

ఫక్కున నవ్వాడు రవి. వాడి చిన్నారి గుండెలో గూడు కట్టుకున్న విషాదం ఆ క్షణంలో దూదిపింజలా ఎగిరిపోయింది.

పది నిమిషాల్లో జనం పోగయ్యారు పలయాకారంలో.

పిల్లలంతా ఒక్కసారి చప్పట్లుకొట్టండి.... హనుమంతూ అందరికీ నమస్కారం పెట్టు" అన్నాడు కోటయ్య హుషారుగా.

వెనుక రెండు కాళ్ళతో నడుస్తూ, ముందు కాళ్ళు జోడించి నమస్కారం పెట్టింది కోతి.

ఇనుప రింగు తీసుకుని మధ్యలో నిలబడ్డాడు.

కోతి ఎగిరి ఆ రింగు మధ్యలోనుండి ఆవతలకు దూకింది.

కిరోసిన్‌లో తడిపిన గుడ్డ చుట్టబడిన మరో రింగుకు అగ్గిపుల్ల గీసి నిప్పు అంటించేడు.

కోతి నదురు బెదురూ లేకుండా మండుతున్న ఆ రింగులోనుంచి దూకింది

పిల్లలంతా చప్పట్లు కొట్టారు.

"పశువులు కాస్తావా?" పొడవాటి కర్ర ఒకటి కోతికి యిచ్చి అడిగాడు కోటయ్య.

ఆ కర్రని విలాసంగా భుజంమీద పెట్టి

కొని వెనుక రెండు కాళ్ళమీద నడుస్తూ అందరిని నవ్వించింది.

"హనుమంతూ పెళ్ళి చేసుకుంటావా?" అడగాడు కోటయ్య.

తలూపింది కోతి.

"ఎర్ర పిల్ల కావాలా? నల్లపిల్లకావాలా?" అక్కడ కూర్చున్న ఇద్దరుఆడపిల్లల్ని చూపిస్తూ అడిగాడు కోటయ్య.

పచ్చటి బంగారు ఛాయలోవున్న ఆడపిల్ల చేయిపట్టుకున్నాడు హనుమంతు.

ఆ పిల్ల బెదిరిపోయి అక్కడనుంచి దూరంగా జరిగి కూర్చుంది.

అందరూ గొల్లున నవ్వారు.

"నీకు కట్నం కావాలా?"

తలూపాడు హనుమంతు.

"పెళ్ళాం కట్నం తీసుకురాకపోతే ఏం చేస్తావ్?"

పళ్ళు పట పట నూరుతూ చిన్న కర్రొకటి తీసుకొని బావబాదుతున్నట్లు నటించింది.

ముచ్చటగా చూస్తున్నాను కోతి చేసే పనులను.

కోటయ్యకు మానవ బలహీనతలు తెలుసు. ప్రాణాపాయకరమైన "ఫీట్స్" కోతిచేత చేయించినా యిష్టపడరుగాని తమలోని బలహీనతలను కోతి అనుకరిస్తుంటే ముచ్చటపడతారు. తమ ఆకార వికారాలు కోతిలో చూసుకొని ఆనందిస్తూ వుంటారు.


"అత్త కోడలిని ఎలా చూస్తుంది?"

కళ్లు మిటకరించి పళ్ళు బయటపెట్టి వికృతంగా చూపింది కోతి.

అక్కడే కూర్చున్న రవికి వాళ్ళ నాయనమ్మ గుర్తుకొచ్చింది. తండ్రి, నాయనమ్మలు కలిసి తల్లిని ఎలా హింసించింది. చివరకు కిరోసిన్ వొంటిమీదపోసి తగలబెట్టినదృశ్యాలు వాడి కళ్ళల్లో మెదిలాయి.

ప్రేక్షకుల్లో వొకరి దగ్గర సిగరెట్టు అడిగి తీసుకుని వెలిగించాడు.

రెండు దమ్ములలాగి కోతినోట్లో సిగరెట్టు వుంచాడు.



కులాసాగా సిగరెట్టు త్రాగడం మొదలు పెట్టింది కోతి.

సిగరెట్టుమీద, సిగరెట్టు త్రాగే తండ్రి గుర్తుకొచ్చాడు రవికి.

ఆతను ఏనాడూ రవిని ప్రేమగా అక్కున

చేర్చుకున్న పాపానపోలేదు. రవి తల్లి చని పోయాక మళ్ళీ పెళ్ళిచేసుకున్నాడు. కట్నం తేలేదని ఆమెనూ రోజూ గొడ్డును బాదినట్లు బాదుతూ వుంటాడు.........

"నీ హనుమంతు బ్రాందీ తాగుతాడా?" అప్పటికే పూర్తిగా నిషాలోవున్న ఓ వ్యక్తి బ్రాందీ సీసాచూపిస్తూ కోటయ్యకు హుషా రొచ్చింది.

కోతి నోట్లో రెండు చుక్కలు రాల్చి నిగళా మందు కొట్టేయ్యొచ్చనుకున్నాడతను.

"బ్రాందీ సీసా యిస్తారట.... అయ్యగారికి నమస్కారం పెట్టు" హనుమంతుకు ఏదో సైగ చేశాడు.

తాగుబోతుకు నమస్కారంపెట్టింది కోతి.

తాగుబోతు దగ్గర బ్రాందీబాటిల్ తీసుకుని బలవంతంగా కోతి నోట్లో కొద్దిగా పోశాడు కోటయ్య.

గొంతు మండిపోవడంతో కోటయ్యకు దూరంగా వెళ్ళే ప్రయత్నం చేసింది కోతి. దాని మెడకువున్న గొలుసును గట్టిగా పట్టుకుని అతను లాగడంతో కదలలేకపోయింది.

బ్రాందీ సీసా కోటయ్య సంచిలో పెట్టు కోబోతుంటే కిస్సుమన్నాడు తాగుబోతు.

"కోతికి బ్రాందీ తాగించమంటే నువ్వు సంచిలో దాచిపెట్టుకుంటావేమిట్రా దొంగ నా కొడకా! మక్కెలిరగ బొడుస్తాను....నేనిచ్చిన బ్రాందీ దానికి తాగించు....కావాలంటే నువ్వు తాగటానికి డబ్బులిస్తాలే!" కోటయ్యమీద కొచ్చి కొట్టబోతున్నట్లుగా మాట్లాడేడతను

కోటయ్యకు భయం వేసింది.

సీసాలో మూడొంతులున్న ఆ బ్రాందీ అంతా తాగి హనుమంతు బ్రతకగల్గుతాడా?

తాగించలేకపోతే తనను, తన కోతిని అసమర్థులుగా జమకడతారేమో!

....హనుమంతు ఎన్ని సాహసాలైనా



# ప్రియా నిజాయితీ

ఎవరినన్నా నటిగా చిత్రరంగంలోకి పరిచయం చేయాలంటే వాళ్ళకి నటన గూర్చి తెలిసుండాలి. అయితే నాకు మాత్రం నటనంటే అసలేమీ తెలీదు అంటూ నిజాయితీగా ఒప్పుకుంటోంది ప్రియాటెండూల్కర్.

చెయ్యగలడు....

వీరావేశం వొచ్చింది కోటయ్యకి.

బలవంతంగా హనుమంతు నోరు తెరిచి కొద్ది కొద్దిగా బ్రాందీ తాగించడం మొదలు పెట్టాడు.

ఆ దృశ్యం రవికి రుచించలేదు.

అక్కడనుంచి వెళ్ళిపోదామనుకున్నాడు. కానీ తాగేక కోతి ఏం చేస్తుందో చూడాలనే ఉత్కంఠ వాడిని అక్కడనుంచి కదలనివ్వలేదు.

అతి కష్టంమీద సీసా అంతా ఖాళీ చేయించాడు కోటయ్య.

పిచ్చి పిచ్చిగా గంతులెయ్యడం మొదలు పెట్టింది కోతి.

కోతి తాగి తందనాలాడటం చుట్టూ చేరిన జనానికి పరమానందంగా వుంది.

నడుస్తూ, నడుస్తూ వొక్కసారి కాళ్ళలో సత్తువపోయినట్లు కుప్పలా కూలిపోయింది కోతి.

పది నిముషాలు గడిచినా కోతిలో కదలిక లేకపోవడంతో జనం అక్కడనుంచి కదల సాగారు.

కోటయ్య పరిచిన దుప్పటిమీద జనం విసిరేసిన చిల్లర డబ్బుల్ని చూడగానే తనుకూడ కోతికి సాయం చేయాలనుకున్నాడు రవి. జేబు లోనుంచి అర్ధరూపాయి బిళ్ళతీసి దుప్పటిమీద విసిరేశాడు.

అందరూ వెళ్ళిపోతున్నా రవి మాత్రం అక్కడనుంచి కదిలే ప్రయత్నం చెయ్యలేదు.

కోటయ్య తన సామాను సర్దుకుంటున్నాడు.

....కోతి లేచి మళ్ళీ మామూలుగా గంతు లేస్తుందా? చనిపోతేనో? కోతుల్ని ఆడించేవాడు మళ్ళీ మరో కోతిని పట్టుకొస్తాడా? దానిచేత కూడా బలవంతంగా తాగిస్తారా జనం?....

ఆలోచిస్తూ కోతివైపే చూస్తూ కూర్చున్నాడు రవి.

బరువుగా భుజంమీద చెయ్యిపడటంతో ఉలిక్కిపడి వెనక్కి తిరిగిచూశాడు. కోపంగా తనవైపే చూస్తున్న తండ్రిని చూడగానే వొణికిపోయాడు.

"సిగరెట్లు తెమ్మని పంపితే. ఇక్కడ తగలడ్డావా గాడిద కొడకా! మహరాజులా కోతులాట చూస్తూ యిక్కడ కూర్చున్నావా! ఇంటికి పద నీ భరతం పడతా!" రవి చెవి మెలిపెడుతూ అన్నాడు రవి తండ్రి.

సిగరెట్లు కొనుక్కు రమ్మని యిచ్చిన డబ్బులు కోతుల్ని ఆడించేవాడికి యిచ్చినందుకు యింటి దగ్గర చితక బాదేశాడు రవిని అతని తండ్రి.

వొళ్ళంతా కదుములు కట్టాయి.

ఆ రాత్రి వాడికి అన్నంకూడ పెట్టలేదు.

నిద్రపట్టక పక్కమీద అటూ, ఇటూ దొర్లేడు రవి.

వాడి ఆలోచనలన్నీ కోతిని గూర్చే.... తనకు తగిలిన దెబ్బలగూర్చి పట్టించుకోలేద వాడు.

కోతి లేచి మామూలుగా తిరుగుతుందా? పీకల్ని తాగి బాపక బలవంతంగా దానిచేత తాగించడం ఎందుకు?

ఆ కోతిని తీసుకుని రేపుకూడ అతనొచ్చి ఆడిస్తే బావుణ్ణు!

ఆంజనేయస్వామి రూపం వాడి కళ్ళల్లో మెదిలింది.

"ఆ కోతిని బ్రతికించుస్వామి.... ఈ జన మంతా కోతులుస్వామి.... ఈ కోతులతో ఆ కోతి పోటీపడలేదు....వీళ్ళ కోతిచేష్టలముందు ఆ కోతి చేసిన పనులు బలాదూరే!"

ఆ రాత్రి కలలో కోతిలేచి మామూలుగా గంతులేస్తున్నట్లు కన్పించింది వాడికి.

❊

